RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 126 పేజీలు - 08 శుక్రవారం 03 ఏప్రిల్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు

## - సభల్లో సీఎం రేవంత్ సందేశం విడుదల



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 02 :** ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా రాష్ట్రమంతటా గ్రామ సభలు జరుగుతు న్నాయి .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సందేశం అందించారు. గ్రామ సభల్లో అధికారులు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపిస్తారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల మూడునెలలు పూర్తయ్యింది. ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ, గత పాలకుల తప్పిదాలను సరిచేస్తూ... సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా మన ప్రభుత్వం పని చేస్తోంది. మేం పాలకులం కాదు... సేవకులం అన్న భావనతో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే కేంద్ర బిందువుగా నిత్యం శ్రమిస్తున్నాం. ప్రతి నిర్ణయంలో ప్రజల మేలు, సామాజిక బాధ్యత, రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటున్నాం. ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో వరుస విజయాలతో ప్రజా పాలనకు మీ ఆమోదం, మద్దతు ప్రకటించారు. మీరు ఇచ్చిన ఈ ఫలితాలు మా బాధ్యతను మరింత పెంచాయి. ప్రభుత్వ పథకాలు అంటే కాగితాలపై కాదు... ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తేవాలన్నది మా సంకల్పం. ఆ ఉద్దేశంతోనే 'ప్రజాపాలన– ప్రగతిప్రణాళిక' పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించాం. మార్చి 6 నుండి 99 రోజుల పాటు, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగాలి. ఊరు వాడ సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రతి అధికారి పని చేయాలి. వేగంగా ఫైళ్ల క్లియరెన్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలి. మహాలక్ష్మి... ఉచిత బస్సుసౌకర్యం, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, మహిళా సాధికారత వంటి పథకాలు మిగతా2లో...

# కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ

- కెసిఆర్ ఇష్టానుసారం కాళేశ్వరం నిర్మాణం
- ఏటిఎంలా ప్రాజెక్టు వాడుకున్న కెసిఆర్
- ఐదు మండలాలపై ఆనాడు నోరు మెదపని కెసిఆర్
- అవినీతిపై కెసిఆర్‌ను జైలుకు పంపుతామన్న కాంగ్రెస్
- రాజ్యసభలో సురేశ్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 02:** రాజ్యసభలో అమరావతి బిల్లుపై చర్చ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందన్నారు. కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్ట్ పిల్లర్లు కుంగాయన్నారు. కాళేశ్వరం వల్ల ఉగయోగం లేదని నివేదికలు చెప్పాయని తెలిపారు. కాళేశ్వరం ప్రజల డబ్బుతో కట్టారా? లేక కేసీఆర్ సొంత డబ్బుతో మిగతా2లో...




## యుద్ధాన్ని ఆపేది లేదు.. అమెరికాకు అవమానం తప్పదు.. తేల్చిచెప్పిన ఇరాన్

**తొలి అక్షరం/అమెరికా,ఏప్రిల్ 02:** అమెరికా, ఇజ్రాయెల్‌లకు ఇరాన్ భారీ హెచ్చరిక జారీ చేసింది. ఎట్టి పరిస్థితుల్లో యుద్ధాన్ని ఆపేది లేదని స్పష్టం చేసింది. అమెరికా బెదిరింపులకు లొంగబోమని తెలిపింది. యుద్ధం ముగింపుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రకరకాల ప్రకటనలు చేస్తున్న వేళ ఇరాన్ చేసిన ప్రకటన సంచలనం సృష్టిస్తోంది. ఈ మేరకు ఇండియాలోని ఇరాన్ ఎంబసీ తన సోషల్ మిగతా2లో...

# కాంగ్రెస్ మోసాలను సోషల్ మీడియాతో ఎండగట్టాలి

## - పార్టీ శ్రేణులకు హరీష్ రావు పిలుపు



**తొలి అక్షరం/సంగారెడ్డి,ఏప్రిల్ 02 :** కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పటాన్‌చెరు నియోజకవర్గం బొల్లారంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండీ ఆరిఫ్ తో పాటు మరో 25 మంది సభ్యులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాలరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరార. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..ప్రస్తుత రాజకీయాల్లో ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉండాలంటే సోషల్ మీడియాలో అత్యంత చురుకుగా మిగతా2లో...

# అమరావతికి చట్టబద్ధతకు థాంక్స్

## - ప్రధాని మోడీని కలిసి లోకేశ్ కృతజ్ఞతలు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 02 :** అమరావతికి చట్టబద్ధత బిల్లుకు బుధవారం లోక్‌సభ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లుకు లోక్‌సభలో ఏకగ్రీవ ఆమోదం లభించింది. వైసీపీ మినహా మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. గురువారం బిల్లును రాజ్యసభలో ప్రవేశ పెట్టారు.

మిగతా2లో...

# చేనేత ఆర్డర్ల రద్దుతో కార్మికులపై కక్ష

- అయిన వారి కోసం..కార్మికుల పొట్ట కొడతారా?
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కవిత



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 02 :** కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల పొట్టకొడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. చేనేత కార్మికులకు ఇచ్చిన విద్యార్థుల యూనిఫాంల ఆర్డర్‌ను ఏకపక్షంగా రద్దు చేయడంపై కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాల్సిన వారికి మేలు చేసేందుకే కార్మికులకు అన్యాయం చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఏటా సుమారు రూ.105 కోట్ల యూనిఫాంల ఆర్డర్ ఇచ్చేవారని.. ఇప్పుడు దాని రద్దుతో వేలాది మందికి ఉపాధి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతల ఉపాధి సంక్షోభంలో పడిందని కవిత ధ్వజమెత్తారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 393 చేనేత సహకార సంఘాలపై తీవ్ర ప్రభావం మిగతా2లో...

# భూభారతి పోర్టల్ ఆవిష్కరణ

## - అక్రమాలకు ఇక చెక్ : పొంగులేటి



**తొలి అక్షరం/రంగారెడ్డి,ఏప్రిల్ 02:** రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసి చూపిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పునరుద్ఘాటించారు. భూ క్రయవిక్రయాల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు రూపొందించిన 'సమీకృత భూభారతి' పోర్టల్‌ను రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం విఠాయిపల్లిలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా ప్రభుత్వమిది అని అన్నారు. ఈ నెలాఖరులో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరుగుతుందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతరం కొనసాగుతుందని చెప్పారు.



## ఫ్యూచర్ సిటీలో పనులు పరిశీలించిన సిఎం రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 02:** కేరళలో ఎన్నికల ప్రచారం ముగించుకుని వచ్చిన సిఎం రేవంత్ రెడ్డి, ఫ్యూచర్ సిటీపై దృష్టి సారించారు. గరువారం అధికారులతో కలసి ఆయన ఫ్యూచర్ సిటీ ప్రాంతాన్ని పరిశీలించారు. ఫ్యూచర్ సిటీలో ఎఫ్‌సిడిఎ కార్యాలయం, స్కిల్స్ యూనివర్సిటీ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. పలు సూచనలు చేశారు. సిఎం వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. కె. రామకృష్ణారావు తదితరులు ఉన్నారు.

# కమిషన్ల కోసమే టెస్కోకు ఆర్డర్లు రద్దు

## - ఎక్స్ వేదికగా ప్రభుత్వ తీరుపై కెటిఆర్ విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 02 :** ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు సంస్థలకు వత్తాసు పలకడమేనా ప్రజా పాలనా..అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. టెస్కోకు విద్యాశాఖ షాక్ అని ఓ ప్రముఖ దినపత్రికలో వచ్చిన కథనాన్ని ఎక్స్‌లో కేటీఆర్ ట్యాగ్ చేస్తూ రేవంత్ సర్కార్ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ టెస్కోకు ఆర్డర్లు రద్దు చేసి ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చి చేనేత సంఘాల కార్మికుల పొట్ట కొడుతుందని.. ఇది ప్రజా ప్రభుత్వమా.. లేక 'ప్రైవేట్' లిమిటెడ్ మిగతా2లో...

# అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఆమోదం

**• వైసీపీ వాకౌట్ • చర్చలో 11 పార్టీలు..18 మంది సభ్యులు**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 02:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. దీంతో ఈ బిల్లుకు పార్లమెంట్ ఉభయ సభల ఆమోదముద్ర ప్రక్రియ ముగిసింది. ఈ బిల్లును కేంద్రం రాష్ట్రపతికి పంప నుంది. ఈ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సం తకం చేసిన తరువాత గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుం ది. గురువారం రాజ్యసభలో కేంద్ర హోం శాఖ సహా య మంత్రి నిత్యానంద రారు బిల్లును ప్రవే శపెట్ట నున్నారు.రాజ్యసభ చైర్మెన్ సీపీ రాధాకృష్ణన్ బిల్లుపై చర్చకు అనుమతి ఇచ్చారు. అమ రావతి చట్టబద్ధత బిల్లుపై జరిగిన చర్చలో 11 పార్టీలు నుంచి 18 మంది సభ్యులు పాల్గొన్నారు. అయితే వైసీపీ రాజ్యసభలో కూడా బిల్లును వ్యతిరేకించి వాకౌట్ చేసింది.

## కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ

(మొదటి పేజీ తరువాయి)

కట్టారా అంటూ ప్రశ్నించారు. రూ.లక్ష కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి నిధులు తీసుకొని కాళేశ్వరం నిర్మించారని కేంద్ర మంత్రి తెలిపారు. భద్రాచలంలో ఉన్న గ్రామాలు ఏపీ పునర్విభజన చట్టంలో చేర్చారని... అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. ఎన్నికల ముందు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపి కేసీఆర్‌ను జైలుకు పంపిస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మాజీ సీఎంపై ఎందుకు విచారణ జరపలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిలదీశారు. ఈ క్రమంలో కాళేశ్వరం అంశంపై రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మేడిగడ్డ పనికిరాకుండా పోవడానికి బీఆర్ఎస్ కారణమని, ఇదే విషయాన్ని నిపుణుల కమిటీ కూడా చెప్పిందన్నారు.కాళేశ్వరాన్ని కేసీఆర్ కుటుంబం ఓ ఏటీఎంలా వాడుకుంది. ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. రూ.లక్షకోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారు. కేసీఆర్‌ను జైల్లో పెడతానన్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఏం చేశారు. ఆనాడు 7 మండలాల విలీనానికి కేసీఆర్ ఒప్పుకున్నారు. విలీనం తర్వాత కూడా సోనియాగాంధీ ఇంటికి ఆయన వెళ్లారని కిషన్‌రెడ్డి అన్నారు.

## కాంగ్రెస్ మోసాలను సోషల్ మీడియాతో ఎండగట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉండాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజా సమస్యలను వెలుగులోకి తేవడంలో సోషల్ మీడియానే నేడు కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా రాష్ట్ర యువతను తీవ్రంగా దగా చేసింది. ఎన్నికలకు ముందు అమలుకాని హామీలిచ్చి గద్దెనెక్కి, అధికారంలోకి వచ్చాక నిలువునా ముంచిందని ఆగ్ర హం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ లేదు, కొత్తగా ఉద్యోగాల కల్పన లేదు. వారు చెప్పిన రెండు లక్షల ఉద్యోగాల హామీ పూర్తిగా బోగస్ అని తేలిపోయింది. యువతతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచించిందని మండిపడ్డారు. అవ్వాతాతల కు పెన్షన్లు పెంచకుండా, కోటి మంది మహిళలకు నెలకు రూ. 2500 ఇవ్వకుండా, రైతన్నలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా ప్రతి వర్గాన్ని దారుణంగా మోసం చేసింది. ఈ ప్రభుత్వ తీరుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మీలాంటి యువత ముందుకొచ్చి ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలి. కాంగ్రెస్ చేస్తున్న ప్రతి మోసాన్ని సోషల్ మీడియా వేదికగా సామాన్య ప్రజలందరికీ తెలిసేలా చేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరు పార్టీ ఇన్‌ఛార్జి ఆదర్శ్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 24 నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

**అధికారికంగా ప్రభుత్వం ఉత్తర్వులు**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 02 :** ఈ నెలాఖరు నుంచి స్కూళ్లకు సెలవులు ప్రారంభం కానున్నాయి. నెలాఖరులోగా సిలబస్ పూర్తి చేసి, పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చింది. ఎండలు దంచికొడుతున్న క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఊరటనిచ్చే వార్త చెప్పింది. వేసవి సెలవుల షెడ్యూల్‌ను అధికారికంగా ఖరారు చేసింది. వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని స్కూళ్లకు సెలవులను అధికారులు ముందుగానే ప్రకటించారు. విద్యాశాఖ తాజా ప్రకటన ప్రకారం.. తెలంగాణలోని స్కూళ్లకు ఈ ఏడాది ఏకంగా 48 రోజుల పాటు వేసవి సెలవులు ఉండనున్నాయి. ఏప్రిల్ 24వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు ఈ సెలవులు అమల్లో ఉంటాయి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలకు ఈ నిబంధన వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. సుదీర్ఘ వేసవి సెలవుల అనంతరం జూన్ 12న తిరిగి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. సెలవులు ప్రారంభమయ్యే లోపు సిలబస్ పూర్తి అయ్యేలా చూడాలని ప్రభుత్వం పాఠశాలల యాజమాన్యాలకు సూచించింది. అవసరమైతే విద్యాపరంగా ఎలాంటి



అంతరాయం లేకుండా వారానికి ఒకసారి అదనపు తరగతులు నిర్వహించవచ్చని తెలిపింది.

## సమస్యలు తెలుసుకోవడమే గ్రామసభల లక్ష్యం

**2047 విజన్‌తో రాష్ట్రాన్ని ముందుకెళుతున్న సిఎం**

**తుమ్మలూరు గ్రామసభలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 02:** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామసభలు విజయవంతంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు రంగారెడ్డి జిల్లా మాహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ 2047 విజన్‌తో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశమన్నారు. మనమందరం ఈ ప్రగతి పాలనలో భాగస్వాములం కావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే




గ్రామసభ ముఖ్య ఉద్దేశం అని సి.ఎస్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతు ందని తెలిపారు. ప్రభుత్వ పథకాలతో పాటు, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్ని హాస్టళ్లు, స్కూళ్లలో డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నట్లు వివరిం చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందిం చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు. మహిళా సాధి కారత కొరకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూ నిఫాం కుట్టే పనులు, ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమని సి.ఎస్ అన్నారు. కళ్యాణ్ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.

## యుద్ధాన్ని ఆపేది లేదు.. అమెరికాకు అవమానం తప్పదు.. తేల్చిచెప్పిన ఇరాన్

(మొదటి పేజీ తరువాయి)

మీడియా వేదికగా ఈ ప్రకటన చేసింది."మేం అమెరికా బాంబుల కారణంగా రాతియుగంలోకి వెళ్లడం లేదు. మాకు 7,000 ఏళ్ల నాగరిక చరిత్ర ఉంది. చరిత్రకు ఈ విషయం తెలుసు. అమాయకులైన పిల్లల్ని చంపి, అమానవీయ నేరాలు చేస్తున్న మీరు రాతియుగాన్ని ఆధునిక ప్రపంచంలోకి తెచ్చారు అనేది స్పష్టం" అని తన ట్వీట్‌లో పేర్కొంది. ఇరాన్‌తో యుద్ధంపై బుధవా రం రాత్రి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. తాము ఇరాన్‌పై చేస్తున్న యుద్ధం కారణంగా ఆ దేశం రాతియుగంలోకి వెళ్తుందన్నారు. ఇరాన్ సైన్యం, నేవీ పూర్తిగా బలహీనపడిపోయాయని చెప్పారు. యుద్ధాన్ని రెండు, మూడు వారాల్లో ముగిస్తామ న్నారు. అయితే, ఇరాన్ మిలిటరీ మాత్రం ట్రంప్ ప్రకటనకు ధీటుగా స్పందించింది. అమెరికాకు తీవ్ర అవమానం జరిగే వరకు యుద్ధాన్ని వదలేది లేదని, అమెరికా పశ్చాత్తాప పడి, లొంగిపోయే వరకు తమ దాడులు కొనసాగుతాయని స్పష్టం చేసింది. ఇరాన్ మిలిటరీకి నష్టం జరిగిందన్న అమెరికా ఆరోపణల్ని కూడా ఆ దేశం ఖండించింది. అమెరికా తమను తక్కువగా అంచనా వేసిందని అభిప్రాయపడింది. ఇరాన్ సైనిక ప్రతినిధి ఒకరు ఈ వ్యాఖ్యలు చేశారు. తమ దేశం దగ్గరున్న సైనిక శక్తి, మిస్సైళ్ల తయారీ గురించి అమెరికా ఇంటెలిజెన్స్‌కు సరిగ్గా తెలియదన్నారు. లాంగ్ రేంజ్ అటాక్ మిస్సైల్స్ డ్రోన్లు, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్, స్పెషలైజ్డ్ ఎక్విప్‌మెంట్ వంటివి తమ దేశం దగ్గరున్నాయని ఇరాన్ ప్రతినిధి మీడియాతో తెలిపారు.

## అమరావతికి చట్టబద్ధతకు థాంక్స్

(మొదటి పేజీ తరువాయి)

హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో అమరావతికి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ ఆమోదించిన నేపథ్యంలో మంత్రి నారా లోకేశ్ భారత ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఐదుకోట్ల మంది ప్రజల ఆకాంక్ష అయిన అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పూర్తి మెజార్టీతో లోక్‌సభలో ఆమోదం లభించడానికి కృషి చేసిన ప్రధాని మోదీకి లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం ఉదయం పార్లమెంట్ హాలులో మంత్రి లోకేశ్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. దేశంలో ఉన్న అన్ని పార్టీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు నిలిపి అమరావతికి చట్టబద్ధత కల్పించిన ప్రధాని మోదీకి ఆంధప్రదేశ్ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు.లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన వెంటనే మంత్రి నారా లోకేశ్ ఆగమేఘాలపై ఢిల్లీ వెళ్లారు. కూటమి పార్టీ ఎంపీలను అభినందించారు. ఉదయం ప్రధానమంత్రి మోదీని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి చూపిన నిబద్ధతను మంత్రి లోకేశ్ ప్రశంసించారు.

## రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు

(మొదటి పేజీ తరువాయి)

అర్హులకు చేరేలా ఈ కార్యక్రమం జరగాలి. తెలంగాణ రైజింగ్ 2047' విజన్ తో ఆర్థికంగానే కాక, అన్నీ రంగాల్లో తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ గా నిలపాలన్నది మన సంకల్పం. ఈ సంకల్పంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి. క్యూర్,ప్యూర్, రేర్‌గా రాష్ట్రాన్ని వర్గీకరించుకున్నాం. వాటి పరిధిలో సేవా, తయారీ, వ్యవసాయ రంగాల్లో ప్రపంచానికి ఆదర్శంగా మనం ఎదగాలి. 99 రోజుల కార్యాచరణ ఒక సాధారణ కార్యక్రమం కాదు.. ఒక దీక్ష. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఒక్కటై... దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా ఎదగాలి. ఇదే నా కల. ఆ కలను సాకారం చేయడంలో ప్రతి తెలంగాణ బిడ్డ భాగస్వామి కావాలి. మీ అందరి సహకారాన్ని కోరుకుంటూ మీ రేవంత్ రెడ్డి అన్న సందేశాన్ని విడుదల చేశారు.

## చేనేత ఆర్డర్ల రద్దుతో కార్మికులపై కక్ష

(మొదటి పేజీ తరువాయి)

చూపనుందని.. కార్మికులు వీధిన పడే దుస్థితి వచ్చిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ శాఖలకు చెందిన దుప్పట్లు, దుస్తులకు సంబంధించి రూ.200 కోట్ల ఆర్డర్లను కూడా తెలంగాణ చేనేతలకు ఇవ్వలేదని ఆరోపణలు గుప్పించారు.÷స్కోకు ఆర్డర్లు ఇవ్వకుండా సంస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు కవిత. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు కల్వకుంట్ల కవిత.

## కమీషన్ల కోసమే టెస్కోకు ఆర్డర్లు రద్దు

(మొదటి పేజీ తరువాయి)

కంపెనీయా..? అని మండిపడ్డారు.రూ. 105 కోట్ల విలువ గల స్కూల్ యూనిఫామ్ ఆర్డర్‌ను వెనక్కి తీసుకోవడం వెనుక మతలబు ఏంటని ప్రశ్నించారు. సంక్షేమ శాఖ నుండి టెస్కోకు దక్కాల్సిన రూ. 200 కోట్ల దుస్తులు, దుప్పట్ల ఆర్డర్ ఇంకా ఇవ్వకపోవడం వెనుక కారణం ఏంటి..? అని అడిగారు.కాంగ్రెస్ దండుపాళ్యం ముఠా కమీషన్లు దండుకోవాలనే యావలో ప్రైవేట్ వ్యక్తులకు ఆర్డర్లు ఇస్తున్నదని ధ్వజమెత్తారు. నేతన్నల ఉసురు పోసుకుంటున్న కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.

## రాష్ట్రప్రజలకు కెసిఆర్ హనుమత్ జయంతి శుభాకాక్షలు




**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 02:** రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ సీతారామచంద్రమూర్తి భక్తుడుగా, బలం, జ్ఞానం, వాక్చాతుర్యం అన్నీకలిసి, అరుదైన వ్యక్తిత్వం కలిగిన జ్ఞానిగా, హిందూ పురాణాలు హనుమంతుడిని కీర్తిస్తాయని కేసీఆర్ తెలిపారు. సంత్ తులసీదాస్ తన రామచరిత మానస్‌లో చెప్పినట్టు అంజనీ సుతుడు జ్ఞానినాం అగ్రగణ్యం., అంటే జ్ఞానుల్లో అత్యున్నతుడు..అని కేసీఆర్ పేర్కొన్నారు. వాల్మీకి రామాయణంలో శ్రీరాముడు అన్నట్టు 'న వాక్యదోషం నచ అపశబ్దం'..అంటే., ఎటువంటి దోషాలు లేని భాషతో, ఉచ్చారణతో, వ్యాకరణం మీద పట్టుతో వాక్ శుద్ధితో ప్రసంగించే గొప్ప వక్త హనుమంతుడు అని కేసీఆర్ కొనియాడారు. ధర్మరక్షణ కోసం, తాను నమ్మిన శ్రీ రామునికి తన శక్తినంతా ధారపోసి, ఎటువంటి ప్రతి ఫలాపేక్ష లేకుండా, ప్రజా సంక్షేమం కోసం నాయకత్వాన్ని తన భుజాలమీద మోసిన బలశాలి, వినయానికి ,విజయానికి మార్గదర్శి, మృదుస్వభావి శ్రీ ఆంజనేయ స్వామి అని కేసీఆర్ కొనియాడారు. జ్ఞానం వాక్చాతుర్యం బలం భక్తి వినయం అన్నీ కలెగలిసిన సంపూర్ణ వ్యక్తిత్వం హనుమంతుడికే సాధ్యం అన్నారు. వారి ఆచరణ ఎల్లకాలం ఆదర్శనీయమని, నేటి యువతరానికి ఆచరణీయమని కేసీఆర్ తెలిపారు. ఆదర్శవంతమైన ఆలోచనలతో, దూరదృష్టితో, తమ జీవితాలను తీర్చిదిద్దుకునే శక్తిని హనుమంతుడు రాష్ట్ర ప్రజలకు అందించాలని, ప్రగతి తిరిగి పుంజుకుని రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా చూడాలని కేసీఆర్ ప్రార్థించారు.

# తొర్రూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన వి.వెంకటరత్నంకు ఘన సన్మానం




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 2:** తొర్రూర్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వి.వెంకటరత్నంని గురువారం అఖిల భారత బి.బి.జె ప్రధాన కార్యదర్శి దళిత రత్న' అవార్డు గ్రహీత, డాక్టర్ తూర్పాటి పాండు ఘనంగా సన్మానించారు.ఇటీవల జరిగిన తొర్రూర్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో వి.వెంకటరత్నం అధ్యక్షుడిగా,డి. నాగేశ్వర్ ఉపాధ్యక్షులుగా మరియు టి. సైదులు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో, డాక్టర్ తూర్పాటి పాండు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ,అధ్యక్షులను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ తూర్పాటి పాండు మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమం కోసం,కోర్టు పరిధిలో ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం నూతన కార్యవర్గం అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా పేదలకు న్యాయం చేకూరేలా న్యాయవాద వృత్తిలో ఉన్నత విలువలను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం స్ఫూర్తిదాయకం

- **తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 2:** రాచరికాన్ని ఎదిరించి స్వేచ్ఛ కోసం గోల్కొండను ఆక్రమించి ఉద్యమించిన మహోనీయుడు, ప్రజలకు స్వేచ్ఛ కోసం బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన వ్యక్తి పాపన్న గౌడ్ జీవితం స్ఫూర్తిదాయకమని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్,గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్ లు అన్నారు. తొర్రూర్ డివిజన్ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వర్ధంతి వేడుకలను గౌడ సంఘాల ఆధ్వర్యంలో గురువారం విశ్రాంతి భవనం ముందు ఉన్న పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. భారతదేశంలో చత్రపతి శివాజీ మహారాజ్ సర్దార్ సర్వాయి పాపన్న మహారాజులు మాత్రమే మొగల్ పాలనకు వ్యతిరేకంగా విరోచితంగా పోరాటం చేసి తరిమికొట్టారని, పేద ప్రజలకు అండగా నిలిచి దోపిడి పాలనకు వ్యతిరేకంగా భారత మాత ఉక్కు సంకెళ్లను తెంచడానికి ప్రాణాలను పణంగా పెట్టి పోరాటం చేశారని అన్నారు. పాపన్న గౌడ్ తెలంగాణ ప్రాంతంలోని జనగామ జిల్లా కిలాసపూర్ గ్రామంలో సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టి చిన్నతనంలోనే పెత్తందారు, జమీందారులకు వ్యతిరేకంగా పోరాటం చేశారని, పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై పెట్టాలని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జనగామ జిల్లాకు పాపన్న గౌడ్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకొని రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ముద్దసాని సురేష్,తూర్పాటి రవి,పేర్ల జంపన్న,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ యూత్ జిల్లా నాయకులు రాజేష్ యాదవ్, గోపా డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గౌడ్,జిఎస్పీఎస్ అధ్యక్షుడు ధీకొండ శ్రీనివాస్,కెఎస్ పిఎస్ అధ్యక్షుడు నాగపురి అశోక్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కుంభం మహేష్ కుమార్ గౌడ్,రావుల శోభన్ బాబు,కెఎంపిఎస్ అధ్యక్షుడు చీకటి రమేష్ గౌడ్, కోశాధికారి జలగం రామ్మూర్తి గౌడ్, యువజన సంఘం జిల్లా కార్యదర్శి పబ్బాల రాము గౌడ్,బిఆర్ఎస్ నాయకులు జై సింగ్ నాయక్,చకి లేల మణిరాజ్, శీలం లింగన్న గౌడ్, తూర్పాటి సతీష్,గౌడ సంఘం నాయకులు నిమ్మల వెంకన్న గౌడ్, బెల్లంకొండ దేవేందర్ గౌడ్, తాళ్లపల్లి బిక్షం గౌడ్, కొయ్యడ కుమారస్వామి గౌడ్,రాజ్ కుమార్ గౌడ్, ఎల్లా గౌడ్, వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలి

- **తొర్రూర్ వికాస్ పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 2:** పోటీ ప్రపంచంలో విద్యార్థినీ, విద్యార్థులు సెల్ ఫోన్ కు దూరంగా ఉండి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వికాస్ పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ అన్నారు. తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని వికాస్ పాఠశాలలో ప్రపంచ బాలల పుస్తక దినోత్సవం సందర్భంగా మొబైల్ ఫోన్ వద్దు – పుస్తకాలు ముద్దు అనే అంశంపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు పుస్తకాలు చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను అలాగే సెల్ ఫోన్ ఉపయోగించడం వల్ల కలిగే నష్టాలను గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలిపారు.వెయ్యికి పైగా పుస్తకాలను విద్యార్థుల ముందు ఉంచి పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్ఫోన్ వదిలి పుస్తకాలు పట్టడం వల్ల ఉజ్వలమైన అయిన భవిష్యత్తుతో పాటు సోషల్ మీడియాలో వచ్చే చెడు ప్రభావాలవైపు వెళ్లకుండా ఉంటారని,దానివల్ల జ్ఞానం పెరిగే అవకాశం ఉందన్నారు. సెల్ ఫోన్ వాడటం వల్ల కంటి చూపు మందగించడం, మెదడు యొక్క ఆలోచన శక్తి తగ్గిపోవడం జరుగుతుందన్నారు. పుస్తకాలు చదవడం వల్ల నాలెడ్జిని పెంచుకొని రాబోయే పోటీ ప్రపంచాన్ని ఎదుర్కోవచ్చని తెలిపారు. పాఠశాలలో ప్రత్యేకమైన లైబ్రరీని ఏర్పాటు చేసి విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కల్పిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కెవి రెడ్డి, శ్రీలత, ప్రిన్సిపాల్ వేణుమాధవ్, నాగరాజు, వైస్ ప్రిన్సిపల్ రాజు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- **తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్**






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 2:** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ అన్నారు.గురువారం ప్రజాపాలన పట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలో 16 వార్డులలో వార్డు సభ కార్యక్రమం నిర్వహించారు. వార్డు సభ కార్యక్రమాన్ని కమిషనర్ శ్యాంసుందర్ ఏర్పాటు చేశారు. ముందస్తుగా తెలంగాణ రాష్ట్ర గేయాన్ని ఆలపించారు.సీఎం రేవంత్ రెడ్డి సందేశం చదివి ప్రతి ఒక్కరికి వివరించారు.తెలంగాణ రాష్ట్ర మేనిఫెస్టో చైర్మన్,తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రవేశపెట్టినటువంటి రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ప్రజల వద్ద నుండి వివిధ రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో మున్సిపల్ ను అభివృద్ధి చేస్తామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా సభలు వేదిక కావాలని అన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500 కే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ సేవల విస్తరణ,రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం,మహిళా సాధికారత వంటి పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు.99 రోజుల కార్యాచరణలో భాగంగా మున్సిపల్ ను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, వార్డు కౌన్సిలర్లు, వార్డుల స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్.పి లు, వైద్య సిబ్బంది, అంగన్ వాడి టీచర్స్, ప్రజలు పాల్గొన్నారు.

# ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న చైర్మన్ తదితరులు

- **ఘనంగా పంచముఖి నాగేంద్ర స్వామి ఆలయ 20వ వార్షికోత్సవం**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 2:** తొర్రూరు డివిజన్ కేంద్రంలోని పంచముఖ నాగేంద్ర స్వామి దేవాలయంలో 20వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఆలయ అర్చకులు ఓలేటిగీతాచార్యులు , యాదగిరాచార్యులు ,నరసింహమూర్తి శర్మ , గన్నవరం ఘనంగా కనుల పండుగ నిర్వహించారు . ఉదయం 6 గంటలకు పూజా కార్యక్రమాల ను ప్రారంభించారు.పంచ సూక్తపఠనంతో ,గోక్షిరాభిషేకం పంచామృత అభిషేకం,అష్టోత్తర పూజ ,మహా నివేదన, మంత్రపుష్పం కార్యక్రమాలను శాస్త్రీయంగా నిర్వహించారు. స్వామి వారిని నూతన వస్త్రాలతో పుష్ప మాలతో సుందరంగా అలంక రించారు.అనంతరం అశ్వత్థ నారాయణ కళ్యాణోత్సవం చేపట్టగా,స్వామివారికి యజ్ఞోపవీత ధారణ,మధుపర్కం మహాసంకల్పం మొదలగు కార్యక్రమాలను లోక కళ్యాణార్థం కన్నుల పండుగగా జరిపారు.ఈ కళ్యాణోత్సవంలో సంగారెడ్డిపేట రాహుల్ హరిత దంపతులు స్వామివారికి నూతన వస్త్రాలను, మాంగల్యాన్ని సమర్పించారు.ఈ కళ్యాణవేడుకల లో తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ ,కౌన్సిలర్ చకిలేలా అలివేణి ,ఆలయ కమిటీ చైర్మన్ గోపారపు నాగేశ్వరరావు సభ్యులు కల్లూరి నాగేంద్ర చారి ధార నాగ శివప్రసాద్ ,నాగరాజు మణికుమార్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం దీక్ష ప్రసాద వినియోగం చేశారు ఆలయ కమిటీ తరపున చైర్మన్ శ్రావణ్ కుమార్ ను ఘనంగా సత్కరించారు

# నిజాంపేట్‌లో విదేశీ భక్తురాలి భక్తి పరవశం..

**అభయ ఆంజనేయ స్వామి మహిమలకు మంత్ర ముగ్ధురాలైన అమెరికన్ మేరీ**

**ఆంజనేయ జయంతి సందర్భంగా ప్రత్యేక దర్శనానికి విచ్చేసిన విదేశీ భక్తురాలు**

**స్వామివారి ఆధ్యాత్మిక శక్తిని కొనియాడిన మేరీ**

**నిజాంపేట్ ఆలయ మహిమలు ప్రపంచానికి తెలియజేయాలన్న ఆకాంక్ష**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 2:** ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా నిజాంపేట్ శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ పుణ్యదినాన విదేశీ భక్తురాలు మేరీ అమెరికా దేశం నుంచి ప్రత్యేకంగా విచ్చేసి స్వామివారి దర్శనం చేసుకోవడం విశేషంగా నిలిచింది. స్వామివారి మహిమలు, ఇక్కడి ఆధ్యాత్మిక వైభవం గురించి తెలుసుకున్న మేరీ ఎంతోకాలంగా ఈ ఆలయాన్ని సందర్శించాలని ఆశపడుతూ వచ్చారు. ఆ ఆశ ఈరోజు నెరవేరడంతో ఆమె ఆనందానికి అవధులు లేకపోయాయి.దర్శనానంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మేరీ భక్తి పరవశంతో స్వామివారిని స్మరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "నిజాంపేట్ అభయ ఆంజనేయ స్వామి ఆలయం గురించి నేను అమెరికాలోనే విన్నాను. ఇక్కడి శక్తి ఎంతో పవిత్రంగా, ఆధ్యాత్మికంగా అనిపించింది. ఆలయంలోకి అడుగుపెట్టిన క్షణం నుంచే నాకు అపారమైన ప్రశాంతత కలిగింది. ఇక్కడి భక్తుల విశ్వాసం, పూజా విధానం చూసి ఎంతో ఆనందం కలిగింది" అని తెలిపారు.ఇంకా ఆమె మాట్లాడుతూ, "స్వామివారి మహిమలు విన్నాక ఇక్కడికి రావాలని బలమైన కోరిక కలిగింది. ఆ కోరిక నెరవేరడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ ఆలయ విశిష్టతను, స్వామివారి గొప్పతనాన్ని నా దేశంలో ఉన్న వారికి కూడా తెలియజేస్తాను" అని అన్నారు.ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు విదేశీ భక్తురాలి భక్తిని చూసి ఆశ్చర్యపోయారు. స్వామివారి కీర్తి దేశాంతరాలకు వ్యాపిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. ఆలయ అధికారులు కూడా మేరీని సాదరంగా ఆహ్వానించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.మొత్తంగా ఆంజనేయ జయంతి పర్వదినం సందర్భంగా జరిగిన ఈ ఘటన నిజాంపేట్ అభయ ఆంజనేయస్వామి మహిమలను ప్రపంచానికి చాటి చెప్పే సంఘటనగా నిలిచింది.



# హనుమాన్ జయంతి ఏటా రెండుసార్లు ఎందుకు? నిజాంపేట్ అర్చకుల ఆధ్యాత్మిక వివరణ

**ప్రాంతీయ సంప్రదాయాల కలయిక: ఉత్తరాదిలో విజయ సంకేతంగా, దక్షిణాదిలో జన్మదినంగా వేడుకలు.**

**తిథి ప్రాశస్త్యం: చైత్ర పౌర్ణమి మరియు వైశాఖ బహుళ దశమిల విశిష్టత.**

**ఆధ్యాత్మిక వైభవం: భక్తుల గందరగోళాన్ని తొలగిస్తూ అర్చకుల శాస్త్రోక్త వివరణ.**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 2:** హనుమాన్ జయంతిని ఏడాదికి రెండుసార్లు జరుపుకోవడంపై భక్తుల్లో నెలకొన్న సందేహాలను నిజాంపేట్ ఆంజనేయ స్వామి ఆలయ అర్చకులు పవన్ స్వామి, అనిల్ స్వామి నివృత్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రామాయణ గాథ ప్రకారం హనుమంతుడి వైశిష్ట్యం రెండు ప్రధాన తిథులతో ముడిపడి ఉందని వివరించారు.చైత్ర పౌర్ణమి నాడు హనుమంతుడు లంకలో సీతమ్మ జాడను కనుగొని, శ్రీరాముడి విజయానికి మార్గం సుగమం చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని ఉత్తర భారతదేశంలో 'విజయోత్సవం' జరుపుకుంటారని తెలిపారు. అయితే, పరాశర సంహిత ప్రకారం వైశాఖ బహుళ దశమి నాడే స్వామివారు జన్మించారని, అందుకే తెలుగు రాష్ట్రాల్లో వైశాఖ జయంతికి అత్యంత ప్రాముఖ్యత ఉందని పేర్కొన్నారు."ఒకటి స్వామి వారి కార్యదక్షతకు నిదర్శనమైతే, మరొకటి ఆయన అవతారానికి సంకేతం. తిథుల గమనం ప్రకారం కొన్నిసార్లు ఒకే నెలలో రెండు వేడుకలు వచ్చినట్లు అనిపించినా, వేటి ప్రాధాన్యత వాటిదే" అని అర్చకులు స్పష్టం చేశారు. హనుమజ్జయంతి ఏదైనా, భక్తితో కొలిచే భక్తులకు ఆంజనేయుడి ఆశీస్సులు మెండుగా ఉంటాయని వారు భక్తులకు తెలియజేశారు.

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**- ఏ రాములు రామన్నపేట ఎంపీడీవో**



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 2:** రామన్నపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ నందు ఏర్పాటుచేసిన గ్రామసభ కార్యక్రమంలో రామన్నపేట ఎంపీడీవో ఏ రాములు మాట్లాడుతూ. ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామన్నపేట సర్పంచ్ గరిక సత్యనారాయణ ఉప సర్పంచ్ మోటే. రమేష్వ్యవసాయ అధికారి ఎజాజ్. అలీ ఖాన్ పంచాయతీ సెక్రెటరీ సైదిరెడ్డి గ్రామ ప్రజలు పెద్దలు వివిధ శాఖల అధికారులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభ



**తొలి అక్షరం/దంతాలపల్లి ఏప్రిల్ 2:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పై గ్రామ సభ విజయవంతం చేయడం జరిగింది ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ కార్యక్రమంలో మాట్లాడుతూ సర్పంచ్ గుగులోతు మంగీలాల్ నాయక్ దుబ్బ తండ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు అదేవిధంగా ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగీలాల్ ఉపసర్పంచ్ రోజా సెక్రెటరీ మమత వార్డు సభ్యులు ఆశా వర్కర్ ఫీల్డ్ అసిస్టెంట్ కరెంట్ డిపార్ట్మెంట్ గ్రామ జిపిఓ పంచాయతీ సిబ్బంది డ్వాక్రా మహిళలు గ్రామ పెద్దలు పాల్గొని ఈ కార్యక్రమంలో విజయవంతం చేయడం జరిగింది

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు



**తొలిఅక్షరం/నర్సింహులపేట ఏప్రిల్ 02:** నర్సింహుల పేట మండలం రామన్నగూడెం గ్రామంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, పాపన్న గౌడ్ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల గౌడ సంఘం కార్యదర్శి చిర్ర సతీష్ గౌడ్, మండల బీసీ సెల్, గౌడ సంఘ ఉపాధ్యక్షులు గుండాగాని వెంకన్న, దొంతుధనంజి, యాదగిరి, రమేష్ , దొంతు వెంకన్న, పుల్లయ్య, మండల యువజన సంఘం అధ్యక్షులు డొంకని ఉపేందర్, దొంతు భద్రయ్య, రామయ్య బేతమళ్ళ వెంకన్న పాల్గొన్నారు.

# ఉద్యమకారుడు మృతి అంత్యక్రియలకు హాజరైన డాక్టర్ చెరుకు సుధాకర్



**తొలి అక్షరం :వలిగొండ, ఏప్రిల్, 02:** వలిగొండ ఉద్యమకారులు సంఘీశెట్టి క్రిస్టఫర్ తదితరులు. ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల్ కేంద్రానికి చెందిన తెలంగాణ కళాకారుడు జాంగిర్ మృతి చెందడం పట్ల అంత్యక్రియలకు హాజరైన ఉద్యమ నేత డాక్టర్ చెరుకు సుధాకర్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. తదితర ఉద్యమకారులందరూ పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి వేడుకల్లో అభయ ఆంజనేయ స్వామిని దర్శించిన చైర్మన్ ధనరాజ్

**• నిజాంపేట్ ఆలయంలో భక్తుల సందడి • వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు • ఆయురారోగ్యాలు కలగాలని ధనరాజ్ ఆకాంక్ష**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబా ఏప్రిల్ 2:** హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని నిజాంపేట్ శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ ధనరాజ్ స్వామివారిని దర్శించుకుని విశేష పూజలు సమర్పించారు. ఈ సందర్భంగా అర్చకులు పవన్ స్వామి, అనిల్ స్వామి వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయ చైర్మన్‌తో పాటు వివిధ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమంలో పాల్గొని భక్తి శ్రద్ధలను చాటుకున్నారు. ధనరాజ్ మాట్లాడుతూ స్వామివారి కృపతో ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. యువత ధర్మ మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. భక్తుల "జై శ్రీరామ్ జై హనుమాన్" నినాదాలతో ఆలయం మార్మోగి, ఆధ్యాత్మిక వాతావరణంలో వేడుకలు ఘనంగా ముగిశాయి.

# నకిలీ ఆభరణాల తాకట్టుతో...రూ.9 లక్షల లోన్ తీసుకున్న కేటుగాళ్లు



**తొలి అక్షరం/ఏన్కూర్ ఏప్రిల్ 2:** నకిలీ బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టి రూ.9 లక్షలు లోన్ తీసుకున్న ఘటన ఖమ్మం జిల్లాఏన్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కల్లూరు డివిజన్, ఏన్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో నకిలీ బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టి బ్యాంకు రుణాలు పొందిన నలుగురు నిందుతులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. ఏన్కూర్ గ్రామీణ బ్యాంకు శాఖా నిర్వాహకులు కె.వి. ప్రశాంత్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏన్కూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. విచారణలో భాగంగా 2024 సంవత్సరంలో బ్యాంకులో బంగారు ఆభరణాల విలువ నిర్ధారించే అధికారి (గోల్డ్ అప్రైసర్) శ్రీపాది సతీష్ (ఏ 1), శ్రీపాది మౌనిక (ఏ 2), రామచంద్రోజు జయమ్మ (ఏ 3),రామచంద్రోజు నరేష్ (ఏ 4)లు కుమ్మక్కై సుమారు 242.25 గ్రాముల బరువున్న నకిలీ బంగారు ఆభరణాలను అసలైనవిగా తాకట్టు పెట్టి రూ. 9.53 లక్షలు రుణాలుగా పొందినట్లు పేర్కొన్నారు. తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించకపోవడంతో ఇటీవల ఆ ఖాతాలు నిరర్ధక ఆస్తులుగా మారాయని, దీంతో బ్యాంకు అధికారులు వేలం ప్రక్రియను చేపట్టారని తెలిపారు. ఆసమయంలో తాకట్టు పెట్టిన ఆభరణాలు నకిలీవని గుర్తించిన అధికారులు, ముగ్గురు నిందితులను న్యాయస్థానం ఎదుట హాజరుపరిచగా శ్రీ పాది మౌనిక పరారీలో ఉన్నట్లు వివరించారు. ఎవరైనా ఇటువంటి మోసపూరిత చర్యలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తప్పని ఏసీపీ హెచ్చరించారు.

# నర్సింగాపురం గ్రామ సభలో ప్రజాపాలన విజయోత్సవం

**సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించిన సర్పంచ్ గోపాల్ దాస్ లలిత**



**తొలి అక్షరం/కొడకండ్ల ఏప్రిల్ 2:** మండల పరిధిలోని నర్సింగాపురం గ్రామంలో 'ప్రజాపాలన 99 రోజుల పాలన' పురస్కరించుకుని గ్రామ సభను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గోపాల్ దాస్ లలిత మరియు ఉప సర్పంచ్ కప్పల రంగయ్య గౌడ్ మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. సభ ప్రారంభంలో తెలంగాణ రాష్ట్ర గేయాన్ని ఆలపించిన అనంతరం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి పథకాలపై ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చించారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారంటీలు ప్రతి పేదవాడి ఇంటికి చేరాలని వారు ఆకాంక్షించారు. ముఖ్యంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ సేవలు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ మరియు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో తాగునీటి సరఫరాకు ఆటంకం కలగకుండా, పారిశుద్ధ్య చర్యలు మెరుగుపరిచేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. 99 రోజుల అభివృద్ధి ప్రస్థానంలో ప్రతి గ్రామస్తుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. గ్రామ కార్యదర్శి ూా. కళ్యాణి, వార్డు సభ్యులు, గ్రామ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న రామన్నపేట ఎంపీడీవో ఏ. రాములు తాసిల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి




**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 2:** రామన్నపేట మండల కేంద్రంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయం నందు ఎమ్మార్వో కార్యాలయం నందు సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినారుఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో ఏ. రాములు తాసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది. సీనియర్ అసిస్టెంట్ బోయ. గాలన్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రామన్నపేట నియోజకవర్గం ఏర్పాటు కొరకు వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 2:** రామన్నపేట మండల కేంద్రంలోనియోజకవర్గ సాధన కోసం ఉదయం 10 గంటలకు జరిగే వాల్ పోస్టర్ ఆవిష్కరణకు కమిటీ సభ్యులు విద్యావేత్తలు యువకులు, విద్యార్థులు అందరూ పాల్గొని విజయవంతం చేయండిరామన్నపేట నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య .రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి కార్యక్రమాలలో భాగంగా రేపు ఉదయం 10:00 గంటల ప్రాంతంలో జరిగే వాల్పోస్టర్ ఆవిష్కరణను సాధన సమితి కమిటీ సభ్యులు మరియు నియోజకవర్గ సాధన కోసం మద్దతు ఇచ్చే ప్రజా ప్రతినిధులు ,మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, మేధావులు, విద్యావేత్తలు, యువతీయువకులు, విద్యార్థులు, వ్యాపారులు, పత్రికా విలేకరులు , సకలజనులు పాల్గొని వాల్ పోస్టర్ ఆవిష్కరణను విజయవంతం చేసి మన రామన్నపేట నియోజకవర్గ సాధనకు ముందుకు పోవుటకు, తగు కార్యక్రమాలకు సహకరించగలరని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి..

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై గ్రామసభ విజయవంతం....సర్పంచ్ భుక్య నర్సి లాలు




**తొలి అక్షరం/ఏన్కూర్ ఏప్రిల్ 2:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై గ్రామసభ విజయవంతం చేయడం జరిగింది అని సర్పంచ్ భుక్య నర్సి లాలు అన్నారు గార్లఒడ్డు గ్రామంలో నిర్వహించిన, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ కార్యక్రమంలో భాగంగాసర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు, అదేవిధంగా ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ భుక్య నర్సి లాలు,ఉప సర్పంచ్ శివలంకి వెంకటేశ్వర్లు,సెక్రటరీ, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్, ఫీల్డ్ అసిస్టెంట్, కరెంట్ డిపార్ట్మెంట్, గ్రామ దీపిక జీపీవో, ఏఇఓ, పోలీస్, పంచాయితీ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొని ఈ కార్యక్రమంను విజయవంతం చేయడం జరిగింది.

# ప్రజాపాలనతో ఇంటింటికీ సంక్షేమ పథకాలు

**• రామవరం సర్పంచ్ గిరగాని క్రాంతికుమార్ గౌడ్**



**తొలి అక్షరం/కొడకండ్ల ఏప్రిల్ 2:** అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రామవరం గ్రామ సర్పంచ్ గిరగాని క్రాంతి కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. గురువారం గ్రామంలో 'ప్రజాపాలన – 99 రోజుల ప్రణాళిక'లో భాగంగా నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర గేయాన్ని ఆలపించిన సర్పంచ్, అనంతరం సీఎం రేవంత్ రెడ్డి పంపిన సందేశాన్ని గ్రామస్తులకు వివరించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రూపొందించిన మేనిఫెస్టో ప్రకారం సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తోడ్పాటుతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. మహాలక్ష్మి పథకం, ₹500లకే గ్యాస్, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు వంటి ఆరు గ్యారంటీలను ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రజల నుండి వివిధ పథకాలకు సంబంధించిన అర్జీలను స్వీకరించిన ఆయన, వేసవిలో తాగునీటి ఎద్దడి కలగకుండా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తామని హామీ ఇచ్చారు. 99 రోజుల అభివృద్ధి లక్ష్యంలో గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఎం. సాంబయ్య, మిషన్ భగీరథ ఏఈ మహేందర్, ఉపసర్పంచ్ కర్ణకంటి శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామ సభ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతు వేదికలో గ్రామ సభ కార్యక్రమం



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 2:** రైతు వేదిక లో జరిగిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ ప్రజా పాలనలో ప్రజల భాగస్వామ్యం పెంపు. ప్రభుత్వ పథకాల పై చర్చ లబ్దిదారుల అభిప్రాయాల సేకరణ. గ్రామ అభివృద్ధి అవసరాల గుర్తింపు మరియు పరిష్కారాలపై చర్చ. పథకాల అమలులో పారదర్శకత పెంపు.వంటి అంశాలపైన జరిగిన గ్రామసభ లో సర్పంచ్ గర్దాస్ విక్రమ్ పాల్గొని మాట్లాడారుఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి,వార్డ్ మెంబెర్ లు చిన్నలచ్చి శంకరమ్మ, రేపాక పారిజాత,పుట్టల లక్ష్మమ్మ ముత్యాలు,కప్పల మంగమ్మ, వరికుప్పల స్వామి,కంబాలపల్లి సత్తయ్య, సింగణబోయిన బాలరాజు, నల్ల ఎల్లేష్, గ్రామ పరిపాలనాధికారి ,పంచాయతీ కార్యదర్శి రసూల్, గ్రామపంచాయతీ సిబ్బంది,వ్యవసాయం అధికారి కిరణ్, విధ్యుత్ శాక సిబ్బంది ,ఆశ వర్కర్ లు, అంగన్వాడీ లు,ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్, బీబీకే, వివో జూ లు మహిళా సంఘాల అధ్యక్షురాళు ,,మహిళా సంఘాల సభ్యులు,సీనియర్ నాయకులు మందడి విధ్యాసాగర్ రెడ్డి, రాజన్నగారి రమేష్, కాటపల్లి యాదయ్యమాజీ సర్పంచ్ , రాసవెంకటేశం,రవ్వ నర్సింహా,సింగణబోయిన జంగయ్య, సింగణబోయిన దశరథ, ఈర్లపల్లి మల్లయ్య, ఈర్లపల్లి రమేష్, మందడి శ్రీధర్ రెడ్డి,చిన్నపాక సురేష్, కంబాలపల్లి శ్రీశైలం,కాటపల్లి మహేష్,జిట్టబోయిన వెంకటేష్,గర్దాస్ కరుణాకర్, నీరుడు నరేష్,గోళ్లేపల్లి యాదయ్య, పగుడాల వెంకటేశం, పల్లపు దుర్గయ్య, నీరుడు వెంకటేష్, ఎర్రబోయిన స్వామి, గర్దాస్ వెంకటేశం, బోనగిరి వెంకటేష్,మండల నర్సింహా, బోనగిరి శ్రీనివాస్,మంటి మల్లేశం,బోనగిరి సంజీవ,రాధారపు శ్రీనివాస్, చిన్నలచ్చి చంద్రయ్య,పగుడాల సుదర్శన్,గర్దాస్ శ్రీకాంత్, గర్దాస్ సాయి,రైతులు,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలో నిప్పులు చెరిగిన 'యాకూబ్'.. పంచాయతీ లెక్కలపై 'ప్రజాపాలన' రసాభాస!

**ప్రజా ప్రతినిధుల ముసుగులో నిధుల స్వాహా? లెక్కలు తేల్చమంటే అధికారుల నీళ్లు నమలడం వెనుక ఆంతర్యమేమిటి?**

**రెండేళ్ల ఖర్చుల చిట్టా ఎక్కడ? యువత ప్రశ్నల వర్షానికి చెమటలు పట్టిన యంత్రాంగం!**

**"ఇది గ్రామసభనా.. లేక తూతూమంత్రం వ్యవహారమా?": పారదర్శకతపై నిలదీసిన యువనేత యాకూబ్.**

**బ్యాంకులు బంద్ ఉన్నాయంటూ కార్యదర్శి వింత సమాధానం.. సాకులు చెబితే ఊరుకోబోమన్న గ్రామస్థులు!**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 2:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల పరిధిలోని హనుమాన్ తండా (తార్ సింగ్ బావి తండా)లో నిర్వహించిన "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" గ్రామసభ అక్షరాలా రణరంగాన్ని తలపించింది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సభలో అధికారుల నిర్లక్ష్యం, నిధుల గోల్‌మాల్‌పై యువనేత యాకూబ్ అగ్నిపర్వతంలా విరుచుకుపడ్డారు. గ్రామ పంచాయతీ నిధుల వినియోగంలో పారదర్శకత ఏదని ఆయన సంధించిన అస్త్రాలకు అధికారులు సమాధానం చెప్పలేక బిక్కుబిక్కుమంటూ గడిపారు. **అక్రమాల పుట్ట పగులుతుందనే భయమా?** సభ ప్రారంభం కాగానే యాకూబ్ అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. "గత రెండేళ్లుగా గ్రామ పంచాయతీకి వచ్చిన నిధులు ఎన్ని? ఖర్చు పెట్టింది ఎంత? ప్రతి పైసాకు లెక్క చూపాల్సిందే" అని డిమాండ్ చేశారు. డీజిల్, కరెంట్ బిల్లులు, టెంట్లు అంటూ చిల్లర కారణాలు చెప్పి అసలు లెక్కలు దాటవేయడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సభలో హామీ ఇచ్చి కూడా ఇప్పటివరకు స్టేట్‌మెంట్ ఎందుకు ఇవ్వలేదని నిలదీయడంతో సభలో ఉద్రిక్తత పరాకాష్టకు చేరింది. **కార్యదర్శి తీరుపై విస్మయం.. బ్యాంకులే బంద్ ఉన్నాయట!** అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న గ్రామ కార్యదర్శి "బ్యాంకులు బంద్ ఉన్నాయి.. అందుకే లెక్కలు తేలలేదు" అని చెప్పడం విడ్డూరంగా ఉందని గ్రామస్థులు మండిపడ్డారు. మూడు నెలల పాటు బ్యాంకులు ఎక్కడైనా మూసివేస్తారా? అని యాకూబ్ ప్రశ్నించగా అధికారులు నీళ్లు నమలడం గమనార్హం. ఇంటి పన్నులు వసూలు చేయడంలో ఉన్న ఉత్సాహం, ఆ నిధులను రికార్డుల్లో నమోదు చేయడంలో ఎందుకు లేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. **సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ఇలాంటి దోపిడీనా?** రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పారదర్శక పాలన సాగుతుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం అధికారులు పాత పద్ధతులే పాటిస్తున్నారని యాకూబ్ ధ్వజమెత్తారు. "మేము చెమటోడ్చి కట్టిన పన్ను డబ్బులు ఏమయ్యాయో తెలుసుకునే హక్కు మాకు ఉంది. రికార్డులు కార్యాలయంలో ఉన్నాయని చెప్ప డం కాదు.. బహిరంగంగా సభలో లెక్కలు చదవాలి" అని పట్టుబట్టారు.



# అవతాపురం గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలి

**గ్రామసభలో సర్పంచ్ తోటకూరి శ్రీనివాస్ పిలుపు**

**తొలి అక్షరం/పెద్ద వంగర ఏప్రిల్ 2:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామసభల కార్యక్రమంలో భాగంగా, నేడు పెద్ద వంగర మండలం అవతాపురం గ్రామంలో గ్రామసభ అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ తోటకూరి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. సభలో గ్రామాభివృద్ధి, పారిశుధ్యం, మరియు రాబోయే కాలంలో చేపట్టబోయే పనులపై సుదీర్ఘంగా చర్చించారు.అవతాపురం గ్రామ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా గ్రామ సర్పంచ్ తోటకూరి శ్రీనివాస్ అభివృద్ధి పనులను వేగవంతం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన లబ్ధిదారులందరికీ అందేలా ప్రత్యేక కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే గ్రామంలో చీకటి సమస్య లేకుండా అన్ని వీధుల్లో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేశామని, మురుగునీటి సమస్య తలెత్తకుండా డ్రైనేజీ వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని, భవిష్యత్తులో కూడా నీటి సమస్య రాకుండా చూస్తామని భరోసా ఇచ్చారు.అంతేకాకుండా, గ్రామస్తుల అవసరాల దృష్ట్యా త్వరలోనే గ్రామంలో ఒక 'విలేజ్ సంత'ను ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు. గ్రామ



అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ, ఎవరికి ఏ సమస్య ఉన్నా నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజలు ఎదుర్కొనే ప్రతి చిన్న సమస్యను కూడా పాలకవర్గం మొత్తం కూర్చుని చర్చించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపిస్తామని సర్పంచ్ శ్రీనివాస్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.నేటి సమాజంలో యువత పాత్ర అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉన్నతమైన లక్ష్యాలతో ముందుకు సాగాలని ఉపసర్పంచ్ గద్దల పరమేశ్వర్ సూచించారు. గ్రామ




సభలో భాగంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని ఆయన కోరారు. రాబోయే విద్యా సంవత్సరంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచేందుకు తాము స్వయంగా క్షేత్ర స్థాయి లో పర్యటించి ముందుండి నడిపిస్తామని భరోసా ఇచ్చారు. వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, ఏఈఓ విశ్వశాంతి, మెడికల్ డిపార్ట్మెంట్ , అంగన్వాడి టీచర్లు, ఉన్నత పాఠశాల ప్రైమరీ స్కూల్ టీచర్స్, గ్రామ ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేశారు.

## అవుతాపురం అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా సహకరిద్దాం

**బిజెపి మండల సోషల్ మీడియా ఇంచార్జ్ సాయి ప్రసన్న చారి**



**తొలి అక్షరం/పెద్దవంగర ఏప్రిల్ 2 :** పెద్దవంగర మండలం అవుతాపురం గ్రామంలో నేడు నిర్వహించిన గ్రామసభలో బీజేపీ సోషల్ మీడియా మండల ఇంచార్జ్ సాయి ప్రసన్న చారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో నూతన పాలకవర్గం చేపట్టిన అభివృద్ధి పనులు అభినందనీయమని కొనియాడారు. ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి ఇంటికీ చేరేలా పాలకవర్గం నిరంతరం కృషి చేస్తోందని, గతంతో పోలిస్తే ప్రస్తుతం గ్రామంలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఇదే ఉత్సాహంతో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు.అనంతరం గ్రామంలోని అప్పర్ ప్రైమరీ పాఠశాల ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఆ సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని, తద్వారా వచ్చే విద్యా సంవత్సరం నాటికి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచవచ్చని సూచించారు. అలాగే గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే 'సంత' వల్ల స్థానిక ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏళ్ల కాలంగా పెండింగ్‌లో ఉన్న బస్టాండ్ సమస్యను పరిష్కరించి, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధే ధ్యేయంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సాయి ప్రసన్న చారి పిలుపునిచ్చారు.

## ప్రజాపాలన లక్ష్యం - పేదల సంక్షేమమే ధ్యేయం

**మైదం చెరువు తండా గ్రామ సభలో సర్పంచ్ సోనియా నరేష్ నాయక్**



**తొలి అక్షరం/కొడకండ్ల ఏప్రిల్ 2:** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందడమే లక్ష్యంగా 'ప్రజాపాలన 99 రోజుల కార్యక్రమం' సాగుతోందని మైదం చెరువు గ్రామ సర్పంచ్ సోనియా నరేష్ నాయక్ అన్నారు. గురువారం మైదం చెరువు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభ ప్రారంభానికి ముందు తెలంగాణ రాష్ట్ర గేయాన్ని ఆలపించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంపిన సందేశాన్ని సర్పంచ్ చదివి వినిపించారు. గ్రామ ప్రజల నుండి వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలు, కొత్త దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో మైదం చెరువు గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు మరియు ఇతర సంక్షేమ పథకాల గురించి సర్పంచ్ ప్రజలకు వివరించారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరవేసేందుకు గ్రామ సభలే సరైన వేదికలని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మహిళా సంఘం వీఓఏ , ఆరోగ్య మరియు విద్యా శాఖల సిబ్బంది, గ్రామ ముఖ్య నాయకులు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**తొలి అక్షరం :వలిగొండ, ఏప్రిల్ 02:** ఈరోజు సంఘం గ్రామంలోని హనుమాన్ జయంతి వేడుకలు, గ్రామ ప్రజలు, వివిధ హిందూ సామాజిక కార్యకర్తలు, అధిక సంఖ్యలో వచ్చి ఘనంగా ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మంద నరసింహ, కందుల తానేష్ గౌడ్ వివిధ హోదాలో పనిచేస్తున్న నాయకులందరూ పాల్గొన్నారు.

## గ్రామ సభ నిర్వహించిన సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్



**తొలి అక్షరం/షాద్ నగర్,ఏప్రిల్ 02:** ఫరూక్ నగర్ మండలం, గిరాయ గుట్ట తండా లో ఈ రోజు ప్రజా పాలనా 99 రోజుల ప్రగతి ప్రణాళిక లో భాగముగా రాష్ట్ర ప్రభుత్వం మేరకు గిరాయి గుట్ట తండా గ్రామ సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ గ్రామ సభ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ అర్హులు అయిన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ప్రభుత్వం ప్రజా పాలనా 99 రోజుల ప్రగతి ప్రణాళిక చాలా ప్రతిష్టాత్మకంగా చేపడుతుంది . ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పతకాలను మన గ్రామంలోని ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రతి వార్డు సభ్యులు తమ తమ వాడలలో బాధ్యత వహించాలని సూచించారు.సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ గారు, సి సి రామచంద్రయ్యా గారు, జి పి ఒ పద్మ గారు, ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు రాణి పాండు, రాజు , మౌనిక రమేష్, కుమార్, సరిత నరేష్ బాబు, సువర్ణ మురళి, సరిత కిషన్, పూజారి పెంటూ, మంగులాల్, బుక్ కీపర్ రాజు, రేష్మా మహిళా సంఘాలు యువకులు, నాయకులు పాల్గొన్నారు.

## హనుమాన్ జన్మోత్సవ శుభాకాంక్షలు

**• బీసీ సేన రంగారెడ్డి**

**జిల్లా అధ్యక్షుడు సదర్ శ్రీను**



**తొలి అక్షరం/షాద్ నగర్,ఏప్రిల్ 02:** బీసీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సదర్ శ్రీను హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా బీసీ సేన సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభక్తి, బలం, ధైర్యం, సేవా తత్వానికి ప్రతీక అయిన హనుమంతుడి ఆశీస్సులతో బీసీ సేన మరింత బలంగా ఎదగాలని ఆకాంక్షించారు. సమాజంలో బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆర్థిక, విద్య, వైద్య, రాజకీయ రంగాల్లో మరింత పురోగతి సాధించాలని పిలుపునిచ్చారు.యువత హనుమంతుడి ఆత్మస్థైర్యం, నిబద్ధతను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని సూచించారు.హనుమంతుడి దీవెనలతో అందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షిస్తూ మరోసారి హనుమాన్ జన్మోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.సమాజంలోని ప్రతి వర్గం సమాన అవకాశాలతో అభివృద్ధి చెందే దిశగా కృషి చేయాలని కోరారు.

# కమిషన్ల మీద ఉన్న దృష్టి అభివృద్ధి మీద లేదు

- ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకోవాలి
- రాజకీయాల్లో పూర్తి బాధ్యత అధికారులదే ఉండాలి
- అప్పులు తీరుస్తూ.. పథకాలు ఇస్తున్నాం: డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్




**తొలిఅక్షరం/నర్సింహులపేట, ఏప్రిల్ 02 :** మండల అధికారులకు కమిషన్ల మీద ఉన్న దృష్టి అభివృద్ధి మీద లేదని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ మండల అధికారులపై తీవ్రంగా మండిపడుతూ అసంతృప్తి వ్యక్తం చేశారు. 99 రోజుల ప్రజాపాలన లో భాగంగా ప్రభుత్వం అందించిన పథకాలు సంక్షేమ అభివృద్ధి గురించి గ్రామసభలు నిర్వహించి ప్రజలకు వివరించారు. గురువారం మండలంలోని పడమటిగూడెం, పెద్దనాగారం గ్రామాల్లో ఆయన పర్యటించారు. పెద్దనాగారం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో మాట్లాడుతూ.. మండలంలోని అధికారులు అవినీతి మీద దృష్టి పెడుతున్నారని.. అభివృద్ధి మీద ధ్యాస లేదని మండిపడుతూ ప్రభుత్వం ఇచ్చిన బిల్లులలో కమిషన్లు అడుగుతుండడం సిగ్గుచేటని భాహాటంగానే విమర్శించి హెచ్చరించారు. మనం అవినీతితో సంపాదించిన డబ్బులు ఎవరి కోసం అని మన పిల్లలను సోమర్లను తయారు చేయడం కోసమే అని సక్రమంగా సంపాదించి మన పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించాలని కోరారు. పద్ధతి మార్చుకోవాలని రాజకీయాల్లో పూర్తి బాధ్యత అధికారులదే ఉండాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి గత ప్రభుత్వం చేసిన అప్పులను తీరుస్తూ కొత్త సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్ బాబు, ఎంపీడీవో రాధిక, మండల పంచాయతీ అధికారి కిన్నర యాకయ్య, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి అనుగ్రహంతో సకల విజయాలు సిద్ధించాలి

- ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి
- శ్రీనగర్ కాలనీలో హనుమాన్ జయంతి వేడుకలు
- ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్





**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 02:** షాద్ నగర్ పట్టణంలోని శ్రీనగర్ శ్రీను కాలనీలో హనుమాన్ జయంతి సందర్భంగా మాజీ కౌన్సిలర్ ప్రేమలత యుగేందర్ పర్యవేక్షణలో హనుమాన్ దేవాలయములో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో మరియు అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ఆంజనేయ స్వామి అనుగ్రహంతో నియోజక వర్గంలోని సకలజనులకు విజయాలు సిద్ధించాలని, అపాయకరమైన సమయాల్లో కూడా ధైర్యాన్ని కోల్పోకుండా, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయడం హనుమంతుని నుండి మనమందరం నేర్చుకోవాలన్నారు. పట్టణ కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు అనిత రఘునాథ్ యాదవ్, జిటి శ్రీను, ఎస్పి శివ, అడ్డు అజాజ్, పినమోని గోపాల్, మాజీ కౌన్సిలర్లు కానుగు అనంతయ్య, వెంకట్ రామ్ రెడ్డి, చెట్ల నర్సిమ, మహాదేవ్ పూర్ సర్పంచ్ అనిత రవీందర్ రెడ్డి, పోమాలపల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి, లింగందాన సర్పంచ్ నాగిల్ల వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, శేరి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అచంచలమైన భక్తి, అపారమైన శక్తి, అజేయమైన ధైర్యానికిప్రతీక ఆ ఆంజనేయుడు

- కేశంపేట మండల మాజీ జడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 02:** అచంచలమైన భక్తి, అపారమైన శక్తి, అజేయమైన ధైర్యానికి ప్రతీకగా ప్రతి హృదయంలో వెలుగొందే భగవాన్ శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా ప్రజలందరికీ కేశంపేట మండలం మాజీ జడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని 15వ వార్డు ఆంజనేయస్వామి గుడి దగ్గర తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశాల మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హనుమంతుడిలా ధైర్యసాహసాలతో, నిస్వార్థ సేవాభావంతో, అపార సహనంతో జీవించాలని, మనిషిలోని భయాలను జయించి, సత్యం, ధర్మమార్గంలో ముందుకు సాగేందుకు హనుమంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ మనతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ భర్త సాదిక్, సీనియర్ నాయకులు జమృద్ ఖాన్, స్థానికులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మునిపంపుల గ్రామంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం

**తాళ్లపల్లి దుర్గయ్య గౌడ్ గౌడ సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి తోలుపునూరి.చంద్రశేఖర్ గౌడ్**

**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 2:** రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వ వర్ధంతి సందర్భంగా మునిపంపుల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ కి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌడ సంఘం పెద్దలు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొగలు అరాచకాలను నిజాం నవాబుల దౌర్జన్యం ఎదిరించి గోల్కొండ కోటపై బహుజన జండా ఎగరేసినటువంటి గొప్ప వీరుడని కొనియాడారు అట్లాంటి వీరుని స్ఫూర్తిగా తీసుకొని బహుజనులంతా ఐక్యంగా ఉండాలని భవిష్యత్తులో దేశంలో రాష్ట్రంలో బహుజనులు రాజకీయంగా సామాజికంగా ఎదగాలని కలిసి మెలిసి ఉండాలని




వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి దుర్గయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శి తోలుపునూరి చంద్రశేఖర్ గౌడ్ ఉపాధ్యక్షులు కోనూరు అంజయ్య గౌడ్ కమిటీ సభ్యులు కుక్కడబు స్వామి గౌడ్ ఉయ్యాల మల్లయ్య గౌడ్ సద్దల సత్తయ్య గౌడ్ అశోక్ గౌడ్ కల్లూరు రవి గౌడ్ మరియు గౌడ పెద్దలు కోనూరు సత్తయ్య ముత్తయ్య మామిళ్ల అశోక్ మామిళ్ళ కుమార్ ఉయ్యాల నరసింహ పులి పలుపుల నాగార్జున మామిళ్ళ నాగార్జున కునూరు శేఖర్ గౌడ్ జితేందర్ గౌడ్ ఉప్పలయ్య గౌడ్ శ్రీనివాస్ గౌడ్ యువకులు వీరమల్లుగౌడ్ గణేష్ గౌడ్ సైదులు గౌడ్ మచ్చ గిరి గౌడ్ సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# ప్రజల సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

**వెల్జర్ల గ్రామ సర్పంచ్ ఆర్. బాబు నాయక్**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 02:** తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ కార్యక్రమం లో భాగంగా ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని వెల్ జర్ల గ్రామం లో ఏర్పాటు చేసిన గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొని ప్రజా ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల గురించి వివరించి గ్రామ సమస్యల గురించి ప్రజలతో చర్చించిన స్వీకరించిన వెల్ జర్ల గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్ ఈ సందర్భంగా సర్పంచ్ ఆర్ బాబు నాయక్ మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రజల భాగస్వామ్యం పెంపు.. ప్రభుత్వ పథకాలపై చర్చ..లబ్ధిదారుల అభిప్రాయాల సేకరణ..గ్రామ అభివృద్ధి అవసరాల గుర్తింపు.. గ్రామ సమస్యల గుర్తింపు మరియు పరిష్కారాల కోసం చర్చ...పథకాల అమలు లో పారదర్శకత పెంపు కోసం ప్రజల మధ్య చర్చించడం జరిగింది అని అన్నారు సభలో పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసుకుని, తాగునీరు, రోడ్లు, డ్రైనేజ్, పారిశుధ్యం వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు




తీసుకుంటామని తెలిపారు. గ్రామ సభలో సభలో ప్రజలు ముఖ్యంగా పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వంటి సమస్యలపై గ్రామ సభలో ప్రశ్నలు అడిగి అధికారుల నుంచి సమాధానాలు పొందారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏ ఎస్ ఐ బుచ్చయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి యాదయ్య, వెటర్నరీ అధికారి అశోక్, ఉప సర్పంచ్ దొడల వెంకటేష్ యాదవ్ ,గ్రామ పెద్దలు కావాలి నర్సింహులు, అనిమి శివరాజ్ గౌడ్, కటికెల తిరుపతి యాదవ్ ,అనీమి గణేష్ గౌడ్, న్యాయవాది దొడ్డి శ్రీనివాస్ ,జాంగారి రవి, జాంగారి జంగయ్య, కావాలి యాదయ్య ,దొడ్డి రామదాసు, దొడ్డి రవీందర్, కావాలి జంగయ్య, కావాలి చిన్న నర్సింహులు, ఈరమోని



రాజు, లోక్య నాయక్, సత్యం రెడ్డి, తుప్పారి శేఖర్ ,మట్ట వెంకటేష్ గౌడ్,,తూప్పారి కుమార్, తూప్పరి రమేష్, దిర్షణం బాలయ్య, మంగలి నరేష్, కావాలి ప్రభు, తుప్పారి నరేష్, కృష్ణ కుమార్, వార్డు సభ్యులు వెంకటయ్య, కావాలి లక్ష్మయ్య, తుప్పరీ రమేష్, దొడ్డి లక్ష్మి రవీందర్, తుప్పరి వనజ కుమార్, వడ్ల అనిత ఆచరీ , రవి నాయక్, లావణ్య దేవేందర్, ప్రవలిక మహేష్ యాదవ్, పవన్ ముదిరాజు, చందర్ నాయక్, మహిళ సంఘం అధ్యక్షురాలు బలమని, వి ఎ వో కావాలి పుష్ప, అంగన్ వాడి టీచర్స్, అయాలు, ఆశ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, గ్రామ యువజన సంఘాల నేతలు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయంలో వైభవంగా జయంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్ లు**


**ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు**

**దేవాలయం అభివృద్ధికి రూ. 6లక్షలతో రేకుల షెడ్డు, గ్రానెట్ అందజేసిన గోపాలచారి**

**దాతను అభినందించిన ఎమ్మెల్యే శంకర్, అభివృద్ధి కమిటి సభ్యులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 02:** షాద్ నగర్ పట్టణంలోని 6వ వార్డులోని హనుమాన్ దేవాలయంలో కౌన్సిలర్ రాజు నాయక్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా గురువారం దేవాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు అర్చకులు, వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో సాదర స్వాగతం పలికారు. దేవాలయ ప్రాంగణంలో దాత గోపాల్ చారి సహకారంతో 6లక్షల తో నిర్మించిన రేకులు షేడ్, గ్రానెట్ పనులను నూతనంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యేతో పాటు





మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్, స్థానిక కౌన్సిలర్ రాజు నాయక్, పార్టీ ముఖ్య నేతలు హాజరయ్యారు. వేదమంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి అభిషేకాలు, విశేష అర్చనలు నిర్వహించారు. ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ లు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి, వేద ఆశీర్వచనం చేశారు. దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చేస్తున్న కృషిని ఎమ్మెల్యే అభినందించారు. వార్డు అభివృద్ధి కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు వావిలాల మల్లేష్ సాగర్, బాస రాజు, రాజు చారి, శ్రీకాంత్, శంకరయ్య, గోనెలశ్రీను, మనోహర్ రెడ్డి, కృష్ణారెడ్డి, కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూరెళ్ల గ్రామంలో ఘనంగా పాపన్న వర్ధంతి వేడుకలు

## కప్పల రవికుమార్ గౌడ్ (కప్పల సోమన్న/పరిటాల రవి) సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 2:** కూరెళ్ళ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా సర్దార్ లిసర్వాయి పాపన్న గౌడ సంఘ జిల్లా అధ్యక్షులు కప్పల సోమయ్య అలియాస్ పరిటాల రవి గ్రామ సర్పంచ్ గడ్డం లిముత్తమ్మ ఉప సర్పంచ్ హనుమంతుల రమేష్ గౌడ సంఘం అధ్యక్షులు సుదగాని మల్లేష్ గౌడ్ కార్యదర్శి గనగాని లిశ్రీనివాస్ గౌడ్ వార్డు మెంబర్లు వడ్లకొండ ధనలక్ష్మి నరసింహా గౌడ్ కడెం నాగమణి కొంపెల్లి స్వప్న భాషబోయిన లింగయ్య బి లిబిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్ జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్ సిపిఐ మండల కార్యదర్శి మారుపాక లివెంకటేశం గ్రామ శాఖ కార్యదర్శి సోమనబోయిన నరసింహా సిపిఎం మండల నాయకులు భాష లిబోయిన లిరాములు ఓయూ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల ఉదయ్ కుమార్ గౌడ సంఘం నాయకులు కప్పల నరసయ్య సుధా గాని శ్రీహరి కప్పల బాలరాజు ఎరుకల సోమయ్య ఎరుకల సత్తయ్య బూరుగు భాషయ్య నరసయ్య బుర్ర యాదయ్య వెంకటయ్య రాములు గుండు సత్తయ్య రంగు రమేష్ ఎరుకల పాపయ్య చెరుకు మల్లేశం బత్తిని యాదగిరి బండి యాదగిరి కప్పల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ఘనంగా ఎలికట్టలో ప్రజాపాలన గ్రామ సభ



**తొలి అక్షరం/షాద్ నగర్,ఏప్రిల్ 02:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా 99 రోజుల కార్యచరణ కింద గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ బుద్ద నవకిరణి నరసింహ ఆధ్వర్యంలో జరిగింది.గ్రామ సభలో పంచాయతీరాజ్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. ఎంపీడీవో బన్సీలాల్, గ్రామపంచాయతీ కార్యదర్శి తేజస్విని, డిప్యూటీ సర్పంచ్ అభినవ్, వార్డు సభ్యుడు గడ్డమీద శ్రీను, గ్రామ పెద్దలు సున్నాల శ్రీశైలం, బుద్ద నరసింహ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు స్పష్టంగా వివరించారు.రైతులకు ఆర్థిక భరోసా కల్పించే రైతు భరోసా, మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించే మహాలక్ష్మి పథకం, గృహ నిర్మాణానికి సంబంధించిన ఇందిరమ్మ ఇళ్లు, పేద కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందించే గృహజ్యోతి పథకం వంటి పథకాల అమలు తీరును వివరించారు.అదేవిధంగా చేయూత పెన్షన్లు, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సన్న రకం వడ్ల కొనుగోలుకు బోనస్, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి అంశాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. పథకాల వివరణతో పాటు గ్రామస్తుల సమస్యలను అధికారులు నేరుగా తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ బుద్ద నవకిరణి, డిప్యూటీ సర్పంచ్ అభినవ్ మాట్లాడుతూ...గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటిని అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని కోరారు.గ్రామ ప్రజలు, స్థానిక ప్రజా ప్రతినిధులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయం

- వర్ధన్నపేట ఎస్సై మేరుగు రాజు
- ఇల్లందలో ఘనంగా పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఏప్రిల్2:** రాచరికపు వ్యవస్థ నీడలో జమిందార్లు,జాగీర్దారుల అరాచకాలను సహించలేక మొగలాయిల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొని సామాన్య ప్రజల హక్కులను కాపాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని వర్ధన్నపేట ఎస్సై మేరుగు రాజు అన్నారు.గురువారం బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి ని పురస్కరించుకొని వర్ధన్నపేట మండలం ఇల్లంద గౌడ సంఘం అధ్యక్షులు సమ్మట సూరి గౌడ్ , ఉపాధ్యక్షులు, కళ్ళు గీతా కార్మిక సంఘం వరంగల్ జిల్లా గౌరవ సలహాదారులు సట్ల సూరయ్య గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎస్సై మెరుగు రాజు హాజరై గౌడ సంఘం అధ్యక్షులు సమ్మట సూరి గౌడ్ , ఉపాధ్యక్షులు సట్ల సూరయ్య గౌడ్, పోశాల వెంకన్న గౌడ్, గౌడ సంఘం సభ్యులతో కలిసి సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేద, బడుగు బలహీనవర్గాలపై జరిగిన అన్యాయాల పైన విరోచిత పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడని కొనియాడారు.గెరిల్లా పోరాటంతో గోల్కొండ కోటను జయించిన వీరుడు పాపన్నగౌడ్ అని, బహుజనుల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసిన పాపన్నగౌడ్ ఆదర్శప్రాయుడని, ఆయన సేవలు చిరస్మరనీయ మన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.గౌడ సంఘం సభ్యులు మడ్డి రాజయ్య గౌడ్, సట్ల నరసింహులు గౌడ్, సట్ల లక్ష్మీనారాయణ గౌడ్, సమ్మెట యాకయ్య గౌడ్, పెద్దగోని కవి రాజు గౌడ్, సట్ల సుభాష్ గౌడ్, సట్ల సాయిలు గౌడ్, సమ్మట వెంకటేశ్వర్లు గౌడ్, సమ్మెట శ్రీరాములు గౌడ్,బాలగాని రాజు గౌడ్,బత్తిని రాజ బాబు గౌడ్,సట్ల అనిల్ గౌడ్ పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కల ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరుతుంది

- నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో

## పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్





**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 02:** గురువారం షాద్ నగర్ మున్సిపాలిటీ 26 వార్డులో భీమమ్మ గారి నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ కలసి ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసి, సందర్భంగా లబ్ధిదారులకు బట్టలు పెట్టి కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు,ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు బచ్చలి నరేష్ కొప్పునూరి ప్రవీణ్ మురళీ మోహన్ అప్పి రాజు నాయక్ జ్రుమద్ ఖాన్, ప్రదీప్ భరత్ లోహటి, నాగమణి, బొట్టు రాజు, మంజుల, నాగేష్, లక్ష్మి, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేకపోతే ఊర్లోకి నో ఎంట్రీ

## - నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు: డీఎస్పీ కృష్ణ కిషోర్






**తొలి అక్షరం/ రాష్ట్ర బ్యూరో- తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం),ఏప్రిల్2:** ప్రతి వాహనదారుడి ప్రాణం మాకు ముఖ్యం.మీ ఇంటి నుండి బయలుదేరిన మీరు క్షేమంగా తిరిగి వెళ్లాలన్నదే పోలీసు శాఖ ఆకాంక్ష.ఇకపై నిబంధనలు అతిక్రమిస్తే ఊరుకునేది లేదు అని తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిషోర్ హెచ్చరించారు. రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్ సేఫ్ - అలైవ్' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తొర్రూరు మండలం చర్లపాలెం, చీకటయపాలెం, హరిపిరాల గ్రామాల్లో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాల వీధుల్లో పోలీసులు స్వయంగా ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ ప్రజలకు ట్రాఫిక్ నిబంధనల గురించి వివరించారు. ర్యాలీ అనంతరం చర్లపాలెం గ్రామ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో డీఎస్పీ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు: **గ్రామాల్లో కొత్త నిబంధన:** ఇప్పటి నుండి ఎంపిక చేసిన ఈ గ్రామాల్లోకి ప్రవేశించాలంటే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. హెల్మెట్ లేని వారికి గ్రామాల్లోకి అనుమతి ఉండదని (నో హెల్మెట్ - నో ఎంట్రీ) స్పష్టం చేశారు. **సెల్‌ఫోన్ మృత్యుపాశం:** డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడటం అత్యంత ప్రమాదకరమని, దీనివల్ల కేవలం డ్రైవర్ మాత్రమే కాకుండా ఎదుటివారు కూడా బలైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. **వేగ నియంత్రణ:** అతివేగమే ప్రమాదాలకు ప్రధాన కారణమని, యువత ఉత్సాహంలో వాహనాలను వేగంగా నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. **కుటుంబానికి బాధ్యత:** ఒక్క రోడ్డు ప్రమాదం ఒక నిండు కుటుంబాన్ని రోడ్డున పడేస్తుందని, ప్రతి వాహనదారుడు తమ వెనుక ఉన్న కుటుంబాన్ని తలచుకుని జాగ్రత్తగా ప్రయాణించాలని కోరారు. **భారీగా తరలివచ్చిన యువత:** సీఐ గణేష్, ఎస్సై గొల్లమూడి ఉపేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో పోలీసులు'రోడ్డు భద్రత-జీవన రక్ష' అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# హనుమాన్ జయంతి

ఎందుకీ రోజు పండుగైంది?
ఏ మహిమ ఈ రోజును
మహోత్సవం చేసింది?
అది కేవలం జననం కాదు స్వామీ
భక్తి భూమిపై అవతరించిన
పవిత్ర క్షణం
అంజనీ గర్భం వెలుగొందిన
రోజు ఇది, వాయుదేవుని ఆశీస్సులు
విరిసిన వేళ ఇది, బలానికి రూపం
భక్తికి ప్రతిరూపం ఆంజనేయ స్వామి
అవతరించిన వేడుక ఇది

సముద్రాన్ని దాటిన ఆ దివ్య
అడుగులు, సీతమ్మకు అందించిన
ఆశాకిరణాలు, లంకను దహించిన
ధర్మాగ్నిజ్వాలలు, రామసేవలో
అంకితమైన జీవన గాథలు
ఈ రోజు మనం జ్ఞాపకం చేసేది అవే
ఒక జన్మ కాదు ఒక జ్ఞానం
ఒక వీరుడు కాదు ఒక విలువ
భక్తి అంటే ఏమిటో నేర్పిన మహిమ
బలం అంటే గర్వం
కాదని చెప్పినవాడు,
సేవలోనే శక్తి ఉందని చూపినవాడు,
రామనామంలోనే పరమార్థం ఉందని
ప్రపంచానికి మార్గం చూపినవాడు

అందుకే ఈ జయంతి
జరుపుకుంటాం,
హృదయాల్లో దీపం వెలిగిస్తాం,
"జై శ్రీరాం" అనే నినాదంతో
భక్తి గర్జనగా మారిపోతాం
ఆంజనేయుడి ఆశీస్సులు తోడైతే,
అడ్డంకులు అన్నీ అగ్నిలో కలిసి
పోతాయి, ధైర్యం, భక్తి, విజయం
మన వెంట నడుస్తాయిజీవితం
దివ్యంగా మారిపోతుంది



– తాడూరు సంపత్
సీనియర్ జర్నలిస్ట్

# గ్రామ పంచాయతీకి 'బాడీ ఫ్రీజర్' విరాళం

## - దాత డాక్టర్ రాజేందర్ రెడ్డి కుటుంబానికి అభినందనల వెల్లువ




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో-తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం),ఏప్రిల్2:** సామాజిక సేవలో భాగంగా కుందూరు కుటుంబం మరోసారి తమ ఉదారతను చాటుకుంది.డాక్టర్ రాజేందర్ రెడ్డి తన కుటుంబ సభ్యుల తరఫున సోమవారం గ్రామ పంచాయతీకి ఒక బాడీ ఫ్రీజర్‌ను విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్.రామ్ నర్సయ్య, పీడీజీ డాక్టర్ రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. **అట్టహాసంగా బహుకరణ కార్యక్రమం:** గ్రామ పంచాయతీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో దాత డాక్టర్ రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా సర్పంచ్ లింగమూర్తికి ఫ్రీజర్‌ను అప్పగించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు దాతల కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.మారుమూల గ్రామాల్లో ఇటువంటి సౌకర్యాలు అందుబాటులో ఉండటం వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అతిథులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీ నర్సింహ, టి. వెంకట్ రెడ్డి, ఈ. విశ్వేశ్వరరావు, సెక్రటరీ మూడ రవీందర్ రెడ్డి, ప్రెసిడెంట్ వదిన పెల్లి శ్రీనివాస్,పెల్లి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, కుందూరు కుటుంబం చేస్తున్న సేవలు ఇతరులకు స్ఫూర్తిదాయకమని వక్తలు కొనియాడారు. స్థానిక నేతలు, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# తెలుగులో తొలి ఎఐ చిత్రం... అంబ ద రివెంజ్

తెలుగు సినీ పరిశ్రమలో సరికొత్త అధ్యాయానికి నాంది పలికే విధంగా.. కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో రూపొందుతున్న తొలి ఫీచర్ ఫిల్మ్ 'అంబ' ద రివెంజ్' ప్రేక్షకుల ముందుకు రానుంది. సాంకేతిక విప్లవాన్ని తెరపైకి తీసుకువస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. హనుమాన్ విజయోత్సవం సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ చిత్రాన్ని నిర్మాత శ్రీకాంత్ రెడ్డి కుందూరు నిర్మిస్తుండగా.. రాణి మాడిసన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇక జయవర్ధన్ మాడి క్రియేటివ్ డైరెక్టర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. శ్రీ లలితకళా ఫిలిమ్స్, నక్క తోక ఫిల్మ్స్ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. పౌరాణిక ఇతిహాసమైన మహాభారతంలోని శక్తివంతమైన పాత్ర అంబ కథను ఆధారంగా తీసుకుని ఈ చిత్రాన్ని వినూత్నంగా తెరకెక్కిస్తున్నారు. ఆధునిక సాంకేతికతతో పాటు ఏఐ టూల్స్ వినియోగంతో విజువల్స్, పాత్రల రూపకల్పన, కథన నిర్మాణం వంటి అంశాలను కొత్త శైలిలో ఆవిష్కరించనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది.

---



## రామాయణ టీజర్ విడుదల



రణ్‌బీర్ కపూర్ ప్రధాన పాత్రలో నితీశ్ తివారీ దర్శకత్వంలో రానున్న సినిమా 'రామాయణ' ఇప్పుడు ఆసక్తి రేకెత్తిస్తోంది. హనుమాన్ జయంతి సందర్భంగా ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేశారు. రాముడి పాత్రలో రణ్‌బీర్ ఆకట్టుకుంటున్నారు. వీఎఫ్ఎక్స్ ఈ టీజర్‌కు హైలైట్ గా నిలిచాయి. సుమారు రూ.4000కోట్లతో ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. మొదటి భాగం దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రభాస్ ఆదిపురుష్ అంతగా ఆకట్టుకోలేక పోయిన తరవాత వస్తున్న ఈ సినిమాపై భారీగా అంచనాలు ఉన్నాయి. సీతగా సాయిపల్లవి నటిస్తుండగా, రావణుడిగా యశ్ నటిస్తున్నారు. 'రామాయణ' ప్రాజెక్ట్‌లో భాగం కావడంపై నటుడు రణ్‌బీర్ కపూర్ మీడియా మీట్‌లో మాట్లాడారు. ఇలాంటి అద్భుతమైన చిత్రాల్లో నటించాలని తాను అనుకున్నానని.. తన కల నెరవేరిందన్నారు. 2000లో విజువల్ ఆర్ట్స్‌కు సంబంధించి విదేశాల్లో శిక్షణ తీసుకున్నా. ఓసారి నా మిత్రుడు.. నువ్వు ఏం కావాలనుకుంటున్నావు? అమెరికాలోనే స్థిరపడి వర్క్ చేయాలనుకుంటున్నావా? అని అడిగాడు. మా సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే సినిమాతో అమెరికా వస్తా అని బదులిచ్చా. ఈ సినిమాతో నా కల నెరవేరిందని రణ్‌బీర్ అన్నారు. ఇందులో నటించేందుకు మొదట తాను ఆసక్తి చూపించలేదన్నారు. తండ్రి అయ్యాక తన ఆలోచనా విధానంలో మార్పు వచ్చిందన్నారు. భయాన్ని వదిలి ధైర్యంగా ఈ సినిమాలో నటించేందుకు ముందుకొచ్చానని తెలిపారు. దీపావళి కానుకగా 'రామాయణ' తొలి భాగం ప్రేక్షకుల ముందుకురానుంది.

# రణబాలిలో ఇంటెన్స్ లుక్‌లో విజయ్

విజయ్ దేవరకొండ హీరోగా, రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పీరియడ్ యాక్షన్ డ్రామా 'రణబాలి'. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ అనంతపురంలో శరవేగంగా జరుగుతోంది. అయితే, తాజాగా ఈ షూటింగ్ స్పాట్ నుండి ఒక వీడియో లీక్ అయింది. ఇందులో విజయ్ దేవరకొండ మునుపెన్నడూ చూడని విధంగా చాలా ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నాడు. లీకైన ఫుటేజీలో విజయ్ ఉగ్రరూపంతో కనిపిస్తున్నాడు. ముఖ్యంగా ఆయన డైలాగ్ డెలివరీ వాయిస్ మోడ్యులేషన్ పీక్స్‌లో ఉందనే చెప్పాలి. ఊర మాస్ డైలాగులు థియేటర్లలో విజిల్స్ వేయించడం ఖాయమనిపిస్తోంది. ఈ లీక్డ్ వీడియో చూస్తుంటే.. పవర్ ఫుల్ యాక్షన్స్ సీక్వెన్స్ తెరకెక్కిస్తున్నట్టుగా అనిపిస్తోంది. ఈ సినిమాలో విజయ్ బాడీ లాంగ్వేజ్, ఆ యాస ఆయన కెరీర్‌లోనే అత్యుత్తమంగా నిలుస్తాయని ఫ్యాన్స్ భావిస్తున్నారు. 'ట్యాక్సీవాలా' తర్వాత విజయ్-రాహుల్ సంకృత్యన్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. పైగా ఇందులో రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుండటంతో అంచనాలు ఆకాశాన్నంటాయి. అయితే, లీకైన వీడియో చూసి ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నప్పటికీ, చిత్ర బృందం మాత్రం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ మధ్య వస్తున్న సినిమాలన్నీ కూడా ఇలాంటి లీకుల బారిన పడుతున్నాయి. మేకర్స్ ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న లీకుల బెడద తప్పడం లేదు. కానీ, రణబాలి లీక్ మాత్రం.. ఈసారి రౌడీ హీరో రష్మికతో కలిసి బి÷-గగెస్ట్ బ్లాక్‌బస్టర్‌ను కొట్టడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.



# డెకాయిట్ మూవీపై ప్రేక్షకుల్లో ఆసక్తి

## అడవి శేష్‌కు జోడీగా మృణాల్ ఠాకూర్

టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్ నటిస్తున్న తాజా చిత్రం 'డెకాయిట్' ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. షనీల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా రివెంజ్ డ్రామా, రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ మేళవింపుగా రూపొందుతోంది. కథ, ట్రీట్‌మెంట్ పరంగా కొత్తదనం చూపించే ప్రయత్నం చేస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది. ఈ చిత్రంలో శేష్‌కు జోడీగా మృణాల్ ఠాకూర్ నటించడం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై మంచి బజ్‌ను సృష్టించాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఇక తాజాగా సినిమా ప్రమోషన్లలో భాగంగా అడివి శేష్ అభిమానులతో సోషల్ మీడియా ద్వారా ముచ్చటిస్తూ కీలక ప్రకటన చేశాడు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'డెకాయిట్' ట్రైలర్‌ను ఏప్రిల్ 4న విడుదల చేయనున్నట్లు ప్రకటించాడు. ఈ ట్రైలర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు మరింత పెరుగుతాయని మేకర్స్ ధీమాగా ఉన్నారు. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుండగా, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. తెలుగుతో పాటు హిందీలో కూడా ఈ సినిమాను విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్, బాలీవుడ్ దర్శకుడు-నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రల్లో కనిపించనుండటం విశేషం. వారి పాత్రలు కథకు బలాన్ని అందించనున్నాయని టాక్ వినిపిస్తోంది. సంగీతాన్ని భీమ్స్ సిసిరోలియో అందిస్తుండగా, టెక్నికల్‌గా కూడా సినిమా ఉన్నత స్థాయిలో ఉండబోతోందని చిత్ర యూనిట్ చెబుతోంది. అడివి శేష్ తన కెరీర్‌లో ఎప్పుడూ కంటెంట్ ఆధారిత సినిమాలతోనే గుర్తింపు పొందాడు. ఇప్పుడు 'డెకాయిట్'తో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంటాడా అన్న ఆసక్తి నెలకొంది. మొత్తానికి ట్రైలర్ రిలీజ్‌తో 'డెకాయిట్'పై ఉన్న హైప్ మరింత పెరగడం ఖాయం.




# కేరళ గడ్డపై గాన గంధర్వుడు.. పాలక్కాడ్‌లో ఎస్పీబీ విగ్రహావిష్కరణ

గాన గంధర్వుడు, దివంగత ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కీర్తి కిరీటంలో మరో కలికితురాయి చేరింది. సంగీతానికి భాషతో సంబంధం లేదని నిరూపిస్తూ, కేరళ గడ్డపై ఆయన భారీ విగ్రహం కొలువుదీరింది. పాలక్కాడ్‌లోని వీటీ భట్ట తిరిప్పాడ్ కల్చరల్ సెంటర్‌లో ఎస్పీబీ 10 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆయన కుటుంబ సభ్యులు, ప్రముఖులు, అభిమానుల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ బాలు కుమారుడు ఎస్పీ చరణ్, ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, గాయకులు మనో, చిత్ర, హరిహరన్, సుజాత మోహన్, విజయ్ ఏసుదాస్ సహా పలువురు సినీ సంగీత ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 'సంగీత మేఘం' పేరిట ఓ ప్రత్యేక సంగీత కార్యక్రమాన్ని నిర్వహించి, తమ గానంతో బాలుకు స్వర నివాళి అర్పించారు. ప్రముఖ శిల్పి ఉన్ని కణయ్ ఈ విగ్రహాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దారు.

గతంలో హైదరాబాద్‌లో ఎస్పీబీ విగ్రహ ఏర్పాటు విషయంలో ప్రాంతీయ వాదాలతో వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. అయితే, తెలుగు రాష్ట్రాలకు భిన్నంగా పరాయి రాష్ట్రమైన కేరళలో ఎలాంటి వివాదాలకు తావులేకుండా బాలు విగ్రహాన్ని ప్రతిష్టించడం ఆయన కీర్తికి దక్కిన నిజమైన గౌరవమని సంగీత ప్రియులు అభిప్రాయపడుతున్నారు. కళాకారుడికి హద్దులుండవని కేరళ ప్రజలు చాటి చెప్పారని




ప్రశంసిస్తున్నారు. 16 భాషల్లో 40 వేలకు పైగా పాటలు పాడి గిన్నిస్ రికార్డు సృష్టించిన ఎస్పీబీ... నటుడిగా, సంగీత దర్శకుడిగా, డబ్బింగ్ ఆర్టిస్టుగా బహుముఖ ప్రజ్ఞ కనబరిచారు. 2020లో కరోనాతో ఆయన కన్నుమూసినప్పటికీ, తన గానంతో సంగీత ప్రియుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. కేరళలో ఈ విగ్రహావిష్కరణ ఆయన అజరామరమైన కీర్తికి నిదర్శనంగా నిలుస్తుంది.